


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | బుధవారం 22-11-2023 | సంపుటి : 06 | సంచిక : 75 | పేజీలు : 8 | వెల : రూ 3-00

## మనసుంటే మార్గమూ ఉంటుంది: సీఎం జగన్

### మత్స్యకార కుటుంబాలకు నిధులు విడుదల చేసిన సీఎం



అమరావతి ఓఎన్జీసీ పైపులైన్ వల్ల నష్టపోయిన మత్స్యకార కుటుంబాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం నిధులు విడుదల చేశారు.దీంతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని 23,458 కుటుంబాలకు రూ.161.86 కోట్ల లబ్ధి చేకూరింది. క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ పద్ధతిలో ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు."ఇవాళ ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా.. ఒక మంచి కార్యక్రమాన్ని సూళ్లూరుపేటలో జరుపుకోవాలని అనుకున్నాం. వర్షాల తాకిడి వల్ల అక్కడికి చేరుకొనే పరిస్థితి లేక ఆ కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నాం. మనం ఇవ్వాలనుకున్న, చేయాలనుకున్న ఆర్థిక సాయం ఆగిపోకూడదనే ఉద్దేశంతో ఓఎన్జీసీ పైపు లైన్ ద్వారా నష్టపోతున్న మత్స్యకారులందరికీ సాయం చేసేందుకు ఇవాళ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా.. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం.""నిజానికి ఇవాళ తిరుపతి జిల్లా వాకాడు మండలం రాయదరువు వద్ద పులికాట్ సరస్సు ముఖద్వారం వద్ద పూడిక తీసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలనుకున్నాం. ఆ కార్యక్రమం వీలునుబట్టి ఈ నెలాఖరులోనో, వచ్చే నెలలోనో చేపడతాం. ఇవాళ ఓఎన్జీసీ పైపులైన్ నిర్మాణం వల్ల, జరుగుతున్న తవ్వకాల వల్ల ఉభయ గోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో 16,408 మంది మత్స్యకారుల కుటుంబాలకు, కాకినాడ జిల్లాలో మరో 7500 మంది, మొత్తంగా 23,458 మంది ఉపాధి కోల్పోయిన మత్స్యకారుల కుటుంబాలకు కలిగిన నష్టాన్ని భర్తీ చేస్తున్నాం.నెలకు రూ.11,500 చొప్పున చెల్లించే ఈ కార్యక్రమంలో ఓఎన్జీసీతో మాట్లాడి, వారితో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. మత్స్యకారుల తరపున ఓఎన్జీసీతో మాట్లాడి 3 దశల్లో రూ. 323 కోట్లు నష్టపరిహారం ఇప్పటికే ఇప్పించాం. ఈ రోజు 4వ విడతగా ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు 6 నెలలకు సంబంధించి రూ.161 కోట్లు పరిహారం ఈరోజు ఇక్కడి నుంచి నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేసే కార్యక్రమం జరుగుతోంది.నాలుగో విడతలో ఇవాళ మనం ఇస్తున్న రూ.161 కోట్లు కలుపుకుంటే మొత్తంగా రూ.485 కోట్లు పరిహారంగా 23,458 కుటుంబాలకు మనం ఇవ్వగలిగాం. ఇంతకుముందు 2012లో కోనసీమ జిల్లా ముమ్మడివరంలో జీఎస్‌పీసీ అప్పట్లో ఇదే రకమైన కార్యక్రమం చేయడం వలన 16,554 మంది మత్స్యకార కుటుంబాలకు నష్టం జరిగింది. రూ.78 కోట్లు ఇవ్వాల్సి ఉంటే.. అప్పటి నుంచి మళ్లీ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వరకు కూడా ఇవ్వని పరిస్థితి. మనకన్నా ముందు చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ఐదేళ్లు పరిపాలన చేసినా కూడా కనీసం ఇది ఇప్పించాలి, మత్స్యకార కుటుంబాలకు తోడుగా ఉండాలనే ఆలోచన చేయలేదు. ఈ డబ్బులు పడకపోతే ఆ మత్స్యకార కుటుంబాలు ఏ రకంగా బతకగలుగుతాయి ? వాళ్లకు ఇవ్వాల్సిన డబ్బులు ఇప్పించాలన్న ఆలోచన గతంలో జరగలేదు. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత మనసు పెట్టి వారికి ఇవ్వాల్సిన డబ్బులు ఫస్ట్ మనం ప్రభుత్వం తరపు నుంచి ఇచ్చేసి.. తర్వాత కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఈ డబ్బును వెనక్కు ఇప్పించుకోగలిగాం.ఎక్కడ మనసు ఉంటుందో అక్కడ మార్గం ఉంటుంది. ఎక్కడైతే మంచి చేయాలనే తపన ఉంటుందో అక్కడ దేవుడి సహకారం ఉంటుంది. దానికి నిదర్శనమే జీఎస్‌పీసీ పరిహారం ఉదంతం. ఇవాళ కూడా ఉభయగోదావరి జిల్లాల్లో 23,458 మంది మత్స్యకార కుటుంబాలకు మంచి చేసే కార్యక్రమాన్ని కూడా క్రమం తప్పకుండా, ప్రతి సంవత్సరం వచ్చేటట్టుగా అడుగులు వేస్తూ.. నాలుగోదఫా రూ.161 కోట్లు ఇప్పిస్తూ... మొత్తంగా రూ.485 కోట్లు ఇప్పించే మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం.ఇవాళ మత్స్యకారుల సంక్షేమం పట్ల ఎంతగా ప్రభుత్వం స్పందిస్తూ అడుగులు ముందుకు వేస్తోందన్నది చెప్పడానికి.. నిన్న విశాఖపట్నంలో జరిగిన ఘటనే ఉదాహరణ. 40 బోట్లు కాలిపోయాయని మన దృష్టికి వస్తే వెంటనే వాళ్లని ఆదుకోవాలని తపన, తాపత్రయం పడ్డాం. వాటికి ఇన్సూరెన్స్ ఉందా ? లేదా ? అని విచారణ చేశాం. ఇన్సూరెన్స్ లేదని తెలిసిన వెంటనే ఎట్టిపరిస్థితుల్లోనూ ఆ మత్స్యకార కుటుంబాలకు విలువ లెక్కగట్టమని చెప్పాం. ఆ బోటుకు సంబంధించి 80 శాతం ప్రభుత్వమే ఇచ్చేట్టుగా వెంటనే ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఆ చెక్కులు ఈరోజే పంపిణీ చేయాలని మంత్రులు, అధికారులను ఆదేశించాం. ప్రతి విషయంలో మనసుపెట్టి అన్ని రకాలుగా మత్స్యకారులకు తోడుగా ఉండే ప్రభుత్వం మనది.ఈ కార్యక్రమంలో సహకరించిన,


## నిరంజన్‌కు వందల ఎకరాలు ఎక్కడివి: రేవంత్ రెడ్డి




వనపర్తి: .)గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట కు మాత్రమే నిధులు కేటాయించారని, వెనుకబడిన పాలుమూరును సిఎం కెసిఆర్ పట్టించుకోలేదని టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. వనపర్తిలో రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాలమూరు బిడ్డకు నాయకత్వం వహించే అవకాశం ఇవ్వాలని, ఉమ్మడి పాలమూరులో కాంగ్రెస్ ఎన్నో ప్రాజెక్టులు కట్టిందన్నారు. కెసిఆర్ సొంతూరు చింతమడకలో గుడి, బడి కట్టింది కూడా కాంగ్రెస్సే అని దుయ్యబట్టారు. తొమ్మిదేళ్లలో విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని, తొమ్మిదేళ్లలో కెసిఆర్ కుటుంబం ఒక్కటే బాగుపడిందన్నారు.కెసిఆర్ కుటుంబం కలలు మాత్రమే నెరవేరాయని, తెలంగాణ సాధనలో జి. చిన్నారెడ్డి కీలక పాత్ర పోషించారని, పాలమూరు జిల్లా ప్రజల ఆశీస్సులతో ఈ స్థాయిలో ఉన్నామని, పదేళ్ల కెసిఆర్ పాలనలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి నిరంజన్ రెడ్డి నీళ్ల నిరంజన్ కాదు అని కమీషన్ల నిరంజన్ అని,వందల ఎకరాల్లో నిరంజన్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో కట్టించుకున్నారని రేవంత్ ఆరోపణలు చేశారు. ఉద్యమ సమయంలో ఏమీ లేదని చెప్పిన నిరంజన్‌కు వందల ఎకరాలు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించాడు. కెసిఆర్ మంత్రి వర్గంలో అత్యంత అవినీతి పరుడు నిరంజన్ రెడ్డి అని ధ్వజమెత్తారు. గుడి, బడి తేడా లేకుండానే భూమలన్నీ నిరంజన్ రెడ్డి మింగేశాడని దుయ్యబట్టారు. పాలమూరు- రంగారెడ్డి పూర్తి కావాలంటే కాంగ్రెస్ రావాలని పిలుపునిచ్చారు.

## ఏపీ విభజన హామీలపై కేంద్ర హోంశాఖ సమీక్ష..

అమరావతి:ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీల అమలుపై కేంద్ర హోం శాఖ ఢిల్లీలో కీలక సమావేశం నిర్వహిస్తోంది. హోం శాఖ కార్యదర్శి నేతృత్వంలో ఈ సమావేశం జరుగుతోంది.ఏపీ విభజన జరిగి దాదాపు పదేళ్లు కావస్తున్నా ఇంకా చాలా అంశాలు పెండింగ్‌లోనే ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ గుర్తు చేస్తోంది. ఇదే విషయంపై ఇప్పటికే సీఎం జగన్ పలుమార్లు ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లారు. కాగా.. తాజాగా ఢిల్లీలో నిర్వహిస్తున్న ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరువుతున్నారు. ఏపీ తరపున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలోని అధికారులు హజరయ్యారు. తెలంగాణ నుంచి ఉన్నతాధి .కారులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.ఢిల్లీలో జరుగుతున్న ఈ సమావేశంలో 13వ షెడ్యూల్‌లో ఉన్న సంస్థలపై ప్రధాన చర్చ జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. మరో వైపు ఢిల్లీలో కీలక సమావేశం జరుగుతున్న సందర్భంలో ఏపీ అభిప్రాయాలు తెలిపేందుకు నిన్న సీఎం జగన్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. హోం శాఖ సమావేశంలో చెప్పాల్సిన విషయాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. విభజన హామీలు నెరవేర్చే బాధ్యత కేంద్రానిదే అని సీఎం జగన్ స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన సందర్భంగా అప్పులు, అదాయం పంపిణీపై ఏపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.అయితే, ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి పదేళ్లవుతున్నా ఇంకా పూర్తిస్థాయిలో పరిష్కారం దొరకలేదని.. విభజన హామీలు నెరవేర్చే బాధ్యత కేంద్రానిదే అంటూ ఏపీ సర్కారు పేర్కొంటోంది. అప్పులు, ఆదాయ కేటాయింపులపై ఏపీ అభ్యంతరాలు వ్యక్తంచేస్తోంది. ఏపీకి అప్పులు 58%, తెలంగాణకు 42%, ఏపీకి ఆదాయం 42% తెలంగాణకు 58%.. తమపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ కోరుతున్న తరుణంలో ఈ సమావేశం కీలక కానుంది.



## మహనీయుల విగ్రహాల కొరకు స్థలం కేటాయించాలి


### మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ శివ జ్యోతి ని గుంటూరు కార్పొరేషన్ మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు గారిని కలిసి వినతి పత్రం సమర్పణ





గుంటూరు నవంబర్ 21 మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయి మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ వారిద్దరి మహనీయులకి విగ్రహాల కోసం స్థలం కేటాయించాలని కోరుతూ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ శివ జ్యోతి ని గుంటూరు కార్పొరేషన్ మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వారిద్దరూ ఆ మహనీయుల విగ్రహాల కోసం స్థలం కేటాయిస్తామని చెప్పడం జరిగిందని జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్ తెలిపారు.నరేంద్ర మాట్లాడుతూ దేశం కోసం ఎంతో ఘనమైన సేవలు కార్గిల్ యుద్ధరంగంలో తీసుకున్న నిర్ణయాలు ముఖ్యంగా మన రాష్ట్రంలో హైవేల కోసం స్వర్ణ చతుర్భుజి ఏర్పాటు చేయటం అలాగే పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన వ్యక్తి అటల్ బీహారి వాజ్ పేయి ని ఈదేశంలో 565 సంస్థానాలని ఏకం చేసిన ఘనత ఉక్కుమనిషి మాజీ ఉప ప్రధాని శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేనని ఆరోజుల్లో దేశం కోసం ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు అమలు చేయడంలో గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు.ఆమహనీయుల విగ్రహాలను మన గుంటూరు నగరంలో లేకపోవడం కొంత బాధాకరమైన విషయం.ఈ ఆజాదీ కా అమృత్ మహోత్సవ ముగింపు వేడుకల్లో భాగంగా ఆ మహనీయుల విగ్రహాలను మన నగరంలో ఏర్పాటు చేయడం కోసం స్థల సేకరణ ఏర్పాటు చేస్తామని అన్నారు అలాగే రేపు కార్పొరేషన్ కౌన్సిల్లో కూడా తీర్మానం చేస్తామని కూడా చెప్పడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివాసరెడ్డి పార్లమెంట్ సంయోజక్ భీమినేని చంద్రశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శులు చరక కుమార్ గౌడ్ చెరుకూరి తిరుపతిరావు వైవీ సుబ్బారావు ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల నాగేంద్ర యాదవ్ ఉపాధ్యక్షులు తిరుమల అనంత పద్మనాభ రావు సుగుణ కార్యదర్శి చంద్రశేఖర్ గుప్తా అసెంబ్లీ కన్వీనర్లు వరికూటి వీర సుధాకర్ కంతేటి బ్రాహ్మయ్య కన్నా రవి దేవ రాజ్ రాచుమల్లు భాస్కర్ మహిళామోర్చా నాయకులు రేణుకా దేవి రమాదేవి మండల అధ్యక్షులు బొలగోని సాంబయ్య సురేష్ జైన్ మదాల సురేష్ లంకా రవి జిల్లా నాయకులు ప్రతాప్ ప్రసాద్ జితేంద్ర గుప్తా భజరంగ్ రామకృష్ణ కొక్కెర శ్రీనివాస్ కామేపల్లి వెంకటేశ్వర్లు షేక్ ఖాసీం కారంశెట్టి రమేష్ షేక్ బిలాల్ మాధవ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పొట్టగొట్టి సంపన్నులకు దేశ సంపద దోచిపెట్టడమే బీజేపీ లక్ష్యం: రాహుల్‌గాంధీ



ఉదయ్‌పూర్: పేదల పొట్టగొట్టి సంపన్నులకు దేశ సంపదను దోచిపెట్టడమే బీజేపీ, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ లక్ష్యమని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ విమర్శించారు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం ఉదయ్‌పూర్‌లోని వల్లభ్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పైనుంచి ప్రజల దృష్టిని మళ్లించడం కోసం ఎన్నికలు వచ్చినప్పుడల్లా విద్వేషాలు రెచ్చగొట్టడం బీజేపీకి అలవాటుగా మారిందని విమర్శించారు. 'ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ ఎందుకు దేశంలో విద్వేషాలు రెచ్చగొడుతుంది..? ఇది చాలా మంది మదిలో మెదులుతున్న ప్రశ్న. ఈ ప్రశ్నకు నేను సమాధానం చెప్పాలనుకుంటున్నా. బీజేపీ విద్వేషాలు రెచ్చగొట్టడానికి ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయి. వాటిలో ఒకటి నిరుద్యోగం, రెండు ద్రవ్యోల్బణం. ఈ రెండింటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించి ఎన్నికల్లో లబ్ధి పొందడం బీజేపీకి బాగా తెలిసిన విధానం. పేదలు, కూలీలు, రైతులు, గిరిజనులు, దళితులను సంపదకు దూరం చేయడమే బీజేపీ, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ లక్ష్యం. ఇప్పటికే కోటీశ్వరులుగా ఉన్న సంపన్నులకు దేశ సంపదను దోచి పెట్టాలన్నదే వాళ్ల అభిమతం' అని రాహుల్‌గాంధీ విమర్శించారు. రాజస్థాన్‌లో ఈ నెల 25న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుంది. మొత్తం 200 అసెంబ్లీ స్థానాలకు ఒకేరోజు పోలింగ్ నిర్వహించనున్నారు. డిసెంబర్ 3న తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతోపాటే రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కూడా వెల్లడి కానున్నాయి.

# సంపాదకీయం

బుధవారం 22-11-2023

## వ్యక్తిగత ప్రయోజనాలకే పెద్ద పీట

కొన్ని రోజులుగా చోటు చేసుకుంటున్న పరిణామాలు పరిశీలిస్తే రాజకీయానికి కొత్త నిర్వచనం ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. సిద్ధాంత రాద్ధాంతాలకు తావు లేదు. ఏదో ఒక పార్టీ టికెట్ సంపాదించి ఎన్నికల్లో పోటీ చేయడమే ముఖ్యం. ఏళ్ల తరబడి అంటిపెట్టుకుని ఉన్న పార్టీని క్షణాల్లో మార్చి వేస్తున్నారు. చొక్కాలు మార్చినట్టు పార్టీలు మారుస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. పార్టీలు మారుతున్న వారిని ప్రజలు ఆదరించటం లేదా... ఆదరిస్తున్నారు. గెలుపు అవకాశం ఉన్న పార్టీలో చేరి దర్జాగా ప్రజాప్రతినిధులుగా ఎన్నికవుతున్నారు. రాష్ట్రంలో ఇప్పుడు జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే రాజకీయాల పట్ల ఏవగింపు కలుగుతుంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని కట్టడి చేసేందుకు ఎన్నికల కమిషన్ అనేక రిస్ట్రిక్షన్స్ పెట్టి, ఎన్నికల కోడ్ ఉపయోగించి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా తనిఖీల్లో 550 కోట్ల నగదు పట్టుబడిందనీ, లక్షల కొద్ది లీటర్ల మద్యం పట్టుబడిందనీ, బంగారంతో పాటు వస్తు సామగ్రి పట్టుబడినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఇప్పుడు జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో అన్ని పార్టీల అభ్యర్థులు చేస్తున్న ఖర్చు 10 వేల కోట్లకు ఎగబాకడం తథ్యమని ఎన్నికల పరిశీలకులు అంచనా వేస్తున్నారు.. ఇందులో మూడు వంతులు నల్లధనం అని అంచనా, దేశం వెలుపల పోగుపడిన వేల కోట్ల మేర నల్లధనం నుండి హవాలా ద్వారా తెప్పించి ఎన్నికల్లో విచ్చలవిడిగా పోటీపడి డబ్బులు పంచుతున్నారు. ఎన్నికల కమిషన్‌కి తెలియకుండా ఎంత డబ్బు ఖర్చు చేస్తున్నారన్న దానికి ఇప్పటివరకు ఖచ్చితమైన ఆధారాలు లేవు. కేవలం అంచనాలు మాత్రమే. ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక అభ్యర్థి రూ 20 కోట్ల నుంచి 100 కోట్ల వరకు హెచ్చిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో 2014 ఎన్నికల్లో రాష్ట్రంలో గెలుపొందిన 119 వారిలో 40 మంది పార్టీలను వీడి వేరే పార్టీ లోనికి వెళ్లారు. 2023 జనరల్ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో రాజకీయ వలసలు ఊపందుకున్నాయి. పూట పూటకు రాజకీయ సమీకరణలు మారిపోతున్నాయి. ఏ పార్టీకి ఎక్కువ అవకాశం ఉన్నది, ఏది తిరిగి అధికారంలోకి వచ్చే పరిస్థితులను అంచనావేస్తూ దాని మీద ఆధారపడి అటు నుంచి ఇటు నుంచి అటు వలసలు పెరుగుతున్నాయి. సొంతగూటికి చేరికలు, కొత్తగూడు వెతుక్కోవటాలు రోజుకో చోటుగా ఉంటున్నాయి. అన్నిటికన్నా ప్రజలలో ఉన్న ఎన్నికల గాలి ఎటువైపు వీస్తుందో అటువైపు రాజకీయ వలసలు పెరుగుతున్నాయి.స్వాతంత్ర పోరాటాల కాలంలో రాజకీయ విలువలు నిబద్ధతను కట్టుబడి ఉన్న పరిస్థితుల నుండి 80 వ దశకం లో ఎమర్జెన్సీ కాలంలో 'ఆయారాం- గయారాం ' సంస్కృతి ఉధృతంగా సాగింది.ఈ నాలుగు దశాబ్దాల కాలంలో రాజకీయ వ్యవస్థ, నైతిక విలువలు పూర్తిగా దిగజారి పోతున్నాయి. ఇప్పుడు పొద్దున ఒక పార్టీలో ఉంటే మధ్యాహ్నానికి మరొక పార్టీలో చేరి సాయంత్రానికి తిరిగి గూటికి చేరిన ఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి. అది అధికారంలో ఉన్న పార్టీ సంఖ్యాబలం ఎప్పుడు ఏ తీరుగా మారుతుందో చెప్పలేని విచిత్ర పరిస్థితి వచ్చింది. దీనిని నిరోధించడానికి 1985లో రాజ్యాంగంలోని షెడ్యూల్ ప్రకారం ఫిరాయింపుల నిరోధక చట్టం (యాంటీ డిఫెక్షన్ లా) తీసుకువచ్చారు. దీనితో పార్టీ గుర్తులతో గెలిచి ఇష్టానుసారంగా పార్టీ మారడం కొంత మేరకు తగ్గింది. కానీ ఎన్నికైన సభ్యులలో మూడింట ఒక వంతు పార్టీ మారితే వారికి ఈ చట్టం వర్తించదని వెలుసుబాటు కల్పించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి వ్యక్తికి భావ ప్రకటన స్వేచ్ఛ తో పాటు వ్యక్తి ఆధిపత్యాన్ని వ్యతిరేకించే హక్కు స్వేచ్ఛ ఉండాలి. ఎవరికైనా నచ్చిన పార్టీని ఎన్నుకునే స్వేచ్ఛ ఉండాలి. ఫిరాయింపులను అడ్డుకునే పేరిట ఒక వ్యక్తి స్వేచ్ఛను హరించే పరిస్థితి రావడం పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో తిరోగమనంగానే చెప్పవచ్చు. అయితే ఇది పూర్తిగా ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛను హరించేది అని చెప్పడానికి అవకాశం లేదు. మరొక మరోవైపు ఈ ఫిరాయింపు నిరోధక చట్టం అనైతిక అవకాశవాదాన్ని అడ్డుకోగలిగింది. పార్టీ మారిన మారుతున్న వారంతా సిద్ధాంతాలకు అనుగుణంగా విధానపరంగానూ విభేదించి పార్టీ మారడం లేదు. కేవలం వ్యక్తిగత ప్రయోజనాలు, స్వార్ధాలే ఎక్కువగా కిరాయింపులకు కారణం అవుతున్నాయి. అంతేకాకుండా రాజకీయ బేరాలు, అధికారం పంచుకోవడాలు జరగడం పరిపాటయింది. దీంతో రాజకీయ అస్థిరత సర్వత్రా వ్యాపించింది. ఈ ఫిరాయింపులతో మొత్తం రాజకీయ స్వరూపమే మారిపోయింది. రాజకీయ సమీకరణల నేపథ్యంలో సంకీర్ణయుగ రాజకీయాల సమయములో ఈ ఫిరాయింపులు ప్రజాస్వామ్య వ్యవస్థకు పెను సవాళ్లు గా మారాయి. ఏ పార్టీ ఎన్నికల రేసులో ముందంజలో ఉంటుందన్నదని భావిస్తారో ఆ పార్టీలోకి వలసలు జోరుగా సాగడం పరిపాటయింది.భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన మెజార్టీ రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారం చేపడుతున్నారు. కాబట్టి ప్రజలలో రాజకీయ చైతన్యం కల్పించి నైతిక విలువలు కలిగిన వారిని, నీతి నిజాయితీపరులుగా ప్రజల కోసం ప్రజల మధ్య ఉండి ప్రజాసేవ చేసి నిస్వార్థంగా ప్రజాసేవ చేసే వారిని ఆదరించి.. ఓటును నోటుకు అమ్ముకోకుండా ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోవాలి.

## మా నమ్మకం నువ్వే జగన్ అనే నినాదంతో ప్రతి గడపకు ఇంచార్జీ శ్రీ పి మురళీ మోహన్ రెడ్డి వందగల్లు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం



కోసిగి, నవంబర్ 21(విభారె న్యూస్) ప్రతి గడపలో మా నమ్మకం నువ్వే జగన్ అనే నినాదంతో సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల జేసియస్ ఇంచార్జీ పి మురళీమోహన్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం కోసిగి మండలం వందగల్లు గ్రామ సచివాలయం నందు ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే(వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా మండల జేసియస్ ఇంచార్జీ పి మురళీమోహన్ రెడ్డి పాల్గొన్నారు.ముందుగా సచివాలయం నందు డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించిన అనంతరం వైయస్సార్సీపీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం మా నమ్మకం నువ్వే జగన్ బ్యాగులను అందజేసి,ప్రతి గడపలో ఏవిధంగా వివరించాలో తెలియజేశారు. ఈకార్యక్రమంలో యంపీపీ ఈరన్న,ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు నాడిగేని నరసింహులు,వైకాపా మండల అధ్యక్షులు బెట్టనగౌడ్, మహంతేష్ స్వామి,సర్పంచ్ శ్రీమతి కోరవంజమ్మ,కాల్వ లక్ష్మయ్య,బుళ్ళి నరసింహులు యంపీటీసి మల్లికార్జున, నేలకోసిగి లక్ష్మన్న,తిమ్మయ్య, గోవిందరాజులు,రామయ్య, ఈరన్న,కాల్వ గోవిందు, యస్.నరసింహులు,యంకన్న, కిందింటి ఈరన్న,ఆర్ నరసింహులు,వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూమా అఖిలప్రియకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు



కృతజ్ఞతలు తెలుపుతున్న రైతులు

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 21 విభారె న్యూస్ :- మాజీ మంత్రి భూమా అఖిలప్రియ కు గుండ్ర మాన్ దీన్నే, బత్తలూరు గ్రామానికి చెందిన రైతులు కృతజ్ఞతలు తెలిపారు. తమకు సాగునీరు అందరం లేదని సహాయం చేయాలని 10 రోజుల క్రితం మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ను కలిసి రైతులు విన్నవించుకోవడం జరిగింది. రైతుల విజ్ఞప్తి మేరకు భూమా అఖిలప్రియ కేసీ కెనాల్ పరిధిలోని బత్తలూరు ఛానల్ ను సనీదర్శించి ఉన్నతాధికారులతో మాట్లాడి సాగునీరు అందేలా చేశారు. సాగునీరు వచ్చేలా సహాయం చేసి ఎండిపోతున్న తమ పంటలను కాపాడిన భూమా అఖిలప్రియను మంగళవారం ఆమె స్వగృహంలో కలిసి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించడంలో విఫలం - ఎస్ఎఫ్ఐ..

**పట్టణ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎంపిక**




పట్టణ నూతన కమిటీ నాయకులు..

విభారె న్యూస్ నవంబర్ 21 ఎమ్మిగనూరు..జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించడంలో ప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు విఫలం చెందారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి విజయ్ ఆరోపించారు. మంగళవారం పట్టణంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) నందు ఎస్ఎఫ్ఐ పట్టణ నూతన కమిటీని ఎమ్మిగనూరు పట్టణ కార్యదర్శి విజయ్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, పట్టణ ప్రదర్శి విజయ్ అన్నారు. రెండు సంవత్సరాలు కావస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఇవ్వడం లేదని ఖాళీగా ఉన్న లెక్చర పోస్టులు భర్తీ చేయకుండా పేద బలుగు బలహీన వర్గ విద్యార్థులను ఎలా చదువుతారని అన్నారు. ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్య అందించడమే మాలక్ష్యం అని చెప్పుకుంటూ మరోవైపు విద్యార్థులకు విద్యకు దూరం చేస్తున్నారని మండి పడ్డారు. అలాగే జూనియర్ కళాశాలలో కూర్చోవడానికి సరైన బెంచులు, క్లాస్ రూముల్లో ఫ్యాన్ లు, త్రాగడానికి నీళ్లు, టాయిలెట్లు కూడా లేక విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నా అధికారులకు ఏమాత్రం పట్టంలేదని ఇప్పటికైనా అధికారులు సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం 13 మందితో పట్టణ నూతన కమిటీ ఎన్నుకొన్నారు కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా వీరేంద్ర,విజయ్ ఉపాధ్యక్షులు ప్రమోద్,అగ్గిరాముడు,రవి, సహాయకార్యదర్శులుగా ఆనంద్, హుసేని, మోహన్, కమిటీ సభ్యులుగా మార్క్, బన్నీ,హరి,కాసిం,కృపానందంనుఎన్నుకోవడంజరిగింది.ఈ కార్యక్రమంలో నితిన్, బజారప్ప డేవిడ్, రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నరకానికి నకళ్ళలా రోడ్లు పట్టించుకోని అధికారులు.

**సిపిఐ యంయల్ ఆర్ ఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఆరోపణ**

కోవేలకుంట్ల నుండి బెలూం శింగవరం వరకు రోడ్లు అస్తవ్యస్తంగా తయారైందని ఈరోడ్లపై ప్రయాణించాలంటే నరకానికి నకళ్ళలా రోడ్లు తయారైందని సిపిఐ యంయల్ ఆర్ ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ గారు ఆరోపించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో రహదారులన్నీ అస్తవ్యస్తంగా ఉన్న మన నాయకులు మాత్రం అవేమీ పట్టనట్టు జిల్లాలోని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి పథంలో ముందుకు దూసుక పోతున్నామని డప్పు వాయిస్తూన్నారని ఇందుకు నిదర్శనం ఈ దహదారులేనని ఆయన ఎద్దేవా చేశారు నంద్యాల జిల్లాలోని ఏ ప్రాంతంలో నైనా రహదారులు మరియు డ్రైనేజీ వ్యవస్థను బాగు పరచామని ప్రజలతో ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు గుండే మీద చెయ్యి వేసి చెప్పగలరా అని ఆయన ప్రశ్నించారు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు కష్టాలను కోరివిని కోరి తెచ్చుకున్నామని బాధపడుతుంటే మన నాయకులు మాత్రం జగనన్న ప్రభుత్వం లో పథకాలతో సంబరాలు జరుపుకుంటున్నారని మాట్లాడుతూ వుండడం నిస్సిగ్గుగా వుందని ఆయన అన్నారు ఇకనైనా పాలకులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా జిల్లా వ్యాప్తంగా సరైన రహదారులు డ్రైనేజీ వ్యవస్థను బాగు పరచాలని ఆయన డిమాండ్ చేశారు

## ఫిషింగ్ హార్బర్ ప్రమాదం.. బాధితులను ఆదుకుంటాం: వైవీ సుబ్బారెడ్డి

విశాఖపట్నం: విశాఖ ఫిషింగ్ హార్బర్ అగ్నిప్రమాదంలో నష్టపోయిన బాధితులను ఆదుకుంటామని వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర సమన్వయ కర్త వైవీ సుబ్బారెడ్డి తెలిపారు.బాధితులు వేటకు వెళ్లేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. బాధితులను అన్ని విధాలా ఆదుకోవాలని సీఎం జగన్ ఆదేశించారని పేర్కొన్నారు. ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందని తెలిపారు. ఘటనలో కుట్రకోణం ఉంటే తప్పకుండా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. .ప్రభుత్వం, అధికార యంత్రాంగం సకాలంలో స్పందించడంతో హార్బర్‌లో ప్రమాద తీవ్రత తగ్గిందన్నారు వైవీ సుబ్బారెడ్డి. పోర్టు, స్టీల్ ప్లాంట్ పోలీసులు వేగంగా స్పందిచారని, లేదంటే ఆయిల్ ట్యాంకర్‌ల నుంచి ముప్పు ఉండేదని తెలిపారు. సీఎం జగన్ మానవతా దృక్పథంతో స్పందించారని చెప్పారు. బోటు ఖరీదు 30 నుంచి 50 లక్షల వరకు ఉన్నప్పటికీ అందులో 80 శాతం ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. పరిహారం గతం మాదిరిగా ఆలస్యం కాకుండా త్వరలోనే అందిస్తామని చెప్పారు.'మునిగిపోయిన బోట్లను తొలగించాలని పోర్టు అధికారులను




కోరాం. ఇతర బొట్లకు అడ్డం లేకుండా మునిగిన బోట్లను త్వరలో బయటకు తీస్తాం. మత్స్యకారుల కష్టాలను తెలుసుకోవాలని సీఎం పంపించారు. అందుకే వచ్చాను. కేవలం పరిహారం మాత్రమే కాదు, ఇతర సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తాం. ప్రమాద కారకులపై చర్యలు తీసుకుంటాం.

## ఓటర్ల జాబితా కు సంబంధించి పెండింగ్లో ఉన్న ఫార్మ్స్ త్వరితగతిన పరిష్కరించాలి

**డిసెంబర్ 15 వ తేది నాటికి 17 వేల ఇళ్లు పూర్తి కావాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన**

కర్నూలు, నవంబర్ 21:- ఓటర్ల జాబితా కు సంబంధించి పెండింగ్లో ఉన్న ఫార్మ్స్ త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్లో ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్ లు, ఎంపీడీఓ లు, తదితరులతో రీ సర్వే, హౌసింగ్, ఎలక్షన్స్, ఆడుదాం ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజుకి రోజు ఫార్మ్స్ ఎక్కువగా వస్తూనే ఉంటాయని, వచ్చిన ఫార్మ్స్ ను ఎప్పటికప్పుడు డిస్పోస్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్, ఫోటోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ కి సంబంధించి చెక్ లిస్ట్ జనరేట్ చేయడంలో పురోగతి లేదని, ముఖ్యంగా కోడుమూరు, ఆలూరు, ఎమ్మిగనూరు మండలాలు అట్టడుగు స్థాయిలో ఉన్నాయన్నారు.. డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్, ఫోటోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ ఫార్మ్స్ జెనరేట్ చేసే పనులలో పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు..రీ సర్వే కి సంబంధించి 160 గ్రామాల్లో విలేజ్ సర్వేయర్, విఆర్ఓ లాగిన్ లలో డేటా ఎంట్రీ నవంబర్ 20 వ తేది నాటికి పూర్తి చేయమని చెప్పామని, ఇంతవరకు కేవలం 127 గ్రామాలలో పూర్తి చేశారన్నారు .విలేజ్ సర్వేయర్, విఆర్ఓ లాగిన్ లలో డేటా ఎంట్రీ పనులు పెండింగ్ లో ఉన్న వారిని కలెక్టరేట్ కు పిలిపించి ఇక్కడే పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కు సూచించారు...



అప్పుడే డిసెంబర్ 15వ తేదీ నాటికి ఫైనల్ ఆర్ఓఆర్ పూర్తి చేసేందుకు వీలవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.. తహసిల్దార్ లాగిన్ లలో కూడా ఎక్కువ రోజులు పెండింగ్ లో ఉంటున్నాయని, పత్తికొండ, కర్నూలు డివిజన్ లో ఎక్కువగా ఉన్నాయని వాటిని వేగవంతంగా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత డివిజనల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు..హౌసింగ్ కి సంబంధించి బేస్మెంట్ లెవెల్ స్థాయి నుండి కంప్లిషన్ స్థాయికి సంబంధించి ప్రత్యేక దృష్టి పెట్టాలని, డిసెంబర్ 15 వ తేది నాటికి 17 వేల ఇళ్లు పూర్తి కావాలని హౌసింగ్ పిడి ని కలెక్టర్ ఆదేశించారు. తుగ్గలి, హ్పాలగుంద, చిప్పగిరి, హోలహర్వి, కల్లూరు, కోడుమూరు, గూడూరు, ఆదోని అర్బన్ బేస్మెంట్ లెవెల్ స్థాయి నుండి కంప్లిషన్ స్థాయిలో జీరో పురోగతి నమోదు చేశారని హ్పాలగుంద, చిప్పగిరి, హోలహర్వి, మంత్రాలయం, కోసిగి, ఎమ్మిగనూరు, ఆలూరు, కౌతాళం, వెల్దుర్తి, పెద్దకడబూరు మండలాలు బేస్మెంట్ లెవెల్ స్థాయి నుండి కంప్లిషన్ స్థాయికి సంబంధించి ఆప్షన్ 3 కింద నిర్మిస్తున్న ఇళ్లలో జీరో పురోగతి నమోదు చేశారని మరల ఇంకొకసారి జీరో పురోగతి నమోదు చేయకుండా ప్రతిరోజు పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత మండలాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సోక్ పిట్ కి సంబంధించి గ్రౌండింగ్ 100 శాతం శనివారం నాటికి పూర్తి చేయాలని చెప్పడం జరిగిందని కానీ కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు మండలాలు మాత్రం ఇంకా గ్రౌండింగ్ శాతంలో తక్కువ పురోగతిలో ఉన్నారని పురోగతి సాధించే తీసుకోవాలని సంబంధిత మండలాల ఎంపిడిఓ లను కలెక్టర్ ఆదేశించారు.

## చేపల స్టోరీ యే... గంగపుత్రులకు కాళరాత్రి

విశాఖపట్టణం, నవంబర్ 21, విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో చోటు చేసుకున్న భారీ అగ్నిప్రమాదం మత్స్యకారులకు తీవ్ర విషాదాన్ని మిగిలిచింది..మత్స్యకారులందరూగాఢ నిద్రలో ఉండగాజరిగిన ఘోర అగ్నిప్రమాదం గంగపుత్రులకు కాళరాత్రిగా మారింది..ఈప్రమాదం వెనుక కుట్ర కోణం దాగిఉందా అనే అనుమానం స్థానికుల్లో రేకెత్తుతోంది. ఓయూట్యూబర్ సముద్రంలో చేపల వేట గురించి స్టోరీ చేసేందుకు వీడియో చిత్రీకరించారు. ఆ తరువాత అక్కడ కొంతమంది ఆకతాయిలతో కలిసి మద్యం పార్టీ చేసుకున్నారని స్థానికులు చెబుతు న్నారు. ఆ యూట్యూబర్ విదేశీ మద్యంతో పార్టీ చేసుకున్నారు. ఇక మద్యం మత్తులో ఏపీ రాజకీయాల గురించి మాట్లాడుకున్నారని.. ఈ క్రమంలో ఓ రెండు పార్టీల గురించి చర్చించుకున్న సందర్భంలో మద్యం పార్టీలో గొడవకు బీజం పడింది. అప్పటికే వారుఏం చేస్తున్నారో.. ఏం మాట్లాడుతన్నారోతెలియని పరిస్థితిలో రాడ్లు, కర్రలతో మద్యం మత్తులో కొట్టుకున్నారు. ఈ గొడవలో ఫిషింగ్ హార్బర్‌లో తల్వార్లు ధ్వంసంయి.మద్యంమత్తులో రెండు వర్గాలు గావిడిపోయునఆకతాయలు రెచ్చిపోయారు.ఓవర్గానికి చెందినవారిని కొంతమంది రెచ్చగొట్టారా..అన్న సందేహం కలుగుతుంది. యూట్యూబర్ వీడియో రికార్డ్ చేసుకొని రావాల్సింది పోయి.. మత్స్యకారులకు విదేశీ మద్యంతో పార్టీ ఇవ్వడం వెనుక కుట్ర కోణం ఉందా అని పోలీసులు విచారిస్తున్నారని సమాచారం అందు తోంది. విశాఖ ఫిషింగ్ హార్బర్ లో జరిగిన అగ్నిప్రమా దంలో ఒకటి కాదు రెండు కాదు సుమారు 50 బోట్లు అగ్నికి ఆహుతి అయిపో యా యి.. రూ. 40 కోట్ల వరకు ఆస్తినష్టం వాటిల్లిందని అంచనా వేస్తున్నారు.. ఎవరో ఆకతాయిలు చేసిన పని...వందలాదిమంది మత్స్య కార కుటుంబాలకు కడుపు కోతను మిగిల్చింది.. కన్న బిడ్డల్లా చూసుకుంటున్న జీవనాధారమైన బోట్లు కళ్ళ ఎదుట అగ్నికి ఆహుతి అయి పోవడంతో జీర్ణించుకోలేక పోతున్నారు. అగ్నిప్రమాదం జరగగానికి ఓమందు పార్టీనే..ఆతర్వాత జరిగిన ఘర్షణే కారణంగా తెలుస్తోంది. ప్రకారం ..కొంతమంది యువకులు మద్యం మత్తులో ఫిషింగ్ హార్బర్‌లో హంగామా సృష్టించారని తెలిపారు. .అర్ధరాత్రి మద్యం గొడవ పడి బోటుకు నిప్పంటిం చారు.. వారికోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.. వారే అని తేలితే.. కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరోవైపు.. ఈ ప్రమాదంలో సుమారు 35 నుండి 40 బోట్లు దగ్ధమయ్యాయి..

## సీట్ల పంచాయితీ...అంత వీజీయే కాదు..

విజయవాడ, నవంబర్ 21, రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఎన్నికల పొత్తుల్లో భాగంగా టీడీపీ -జనసేన సీట్ల కసరత్తు కొనసాగుతోంది. అందులో భాగంగా రెండు పార్టీల నుంచి పోటీ ఉన్న నియోజకవర్గాల పైన ముందుగా ఫోకస్ చేసారు. సమీకరణాలు..నేతల బలాబాలు అధారంగా సీట్లు కేటాయిస్తున్నారు. జనసేన నుంచి టీడీపీకి తమ పార్టీకి కేటాయించే సీట్ల పైన ప్రతిపాదనలు అందాయి. దీంతో, ఇప్పుడు టీడీపీ ఈ సీట్ల కేటాయింపు పైన కీలక నిర్ణయాలకు సిద్దమైంది.ఏపీలో టీడీపీ, జనసేన పొత్తుతో సీట్ల వ్యవహారం ఆసక్తి కరంగా మారుతోంది. రెండు పార్టీల కీలక నేతలు ఒకే నియోజకవర్గంలో ఉన్నచోట ఏం జరుగుతుందన్నది ఉత్కంఠ రేపుతోంది. ఇప్పుడే సీట్లు ఎవరికనేది బయటకు చెప్పటం ద్వారా సమస్యలు వస్తాయని భావిస్తున్న రెండు పార్టీల అధినేతలు..అంతర్గతంగా మాత్రం కసరత్తు కొనసాగిస్తున్నారు. పై స్థాయిలో గుంభనంగా ఉంటున్నా కింది స్థాయిలో సీట్లపై అంతర్గతంగా తర్జనభర్జనలు నడుస్తున్నాయి. రాజమహేంద్రవరం రూరల్ అసెంబ్లీ స్థానానికి టీడీపీ సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సిటింగ్ ఎమ్మెల్యేలు అందరికీ సీట్లు ఇస్తామని ఆ పార్టీ అధినేత చంద్రబాబు గతంలో ప్రకటించారు. జనసేన కీలక నేత కందుల దుర్గేశ్ కూడా అదే నియోజకవర్గాన్ని ఆశిస్తున్నారు. దుర్గేశ్‌కు జనసేన నాయకత్వం ప్రాధాన్యం ఇస్తూ ఆయనకు సీటు ఇవ్వాలని భావిస్తోంది. దుర్గేశ్ కు ఈ సీటు ఖాయం అయిందనే ప్రచారం జరుగుతోంది. దుర్గేశ్‌కు రాజమండ్రి రూరల్ తప్పనిసరిగా ఇవ్వాలని జనసేన గట్టిగా పట్టుబడితే బుచ్చయ్యను రాజమండ్రి అర్బన్ లేదా రాజానగరం సీట్లలో ఒక చోటకు మార్చాల్సి వస్తుంది. ఆయన్ను మార్చలేమని టీడీపీ నాయకత్వం తేల్చిచెబితే.. దుర్గేశ్‌కు రాజానగరం కేటాయించాల్సి వస్తుంది. ఆ సీటుకు ప్రస్తుతం బొడ్డు వెంకటరమణ టీడీపీ ఇన్‌చార్జిగా ఉన్నారు. సర్దుబాట్లలో ఈ సీటు మరొకరికి ఇవ్వాల్సి వస్తే బాధపడవద్దని ఆయనకు నాయకత్వం ముందుగానే చెప్పింది. రాజమండ్రి ఎంపీ సీటుకు ఆయన పేరు కూడా ప్రతిపాదనల్లో ఉంది. పిఠాపురంలో మాజీ ఎమ్మెల్యే వర్మ తన పని తాను చేసుకుంటున్నారు. అక్కడ జనసేన సీటు ఖాయమని తెలుస్తోంది. భీమవరం, కాకినాడ, అమలాపురం, రాజోలు, అమలాపురం, గాజువాక, పీ గన్నవరం,కైకలూరు, గిద్దలూరు, ఆళ్లగడ్డ సీట్లు ఇప్పటి వరకు జనసేనకు కేటాయించటం ఖాయమనే చర్చ సాగుతోంది. గోదావరి జిల్లాల్లోనే జనసేనకు కేటాయించే సీట్ల పైన టీడీపీ సీనియర్లలో టెన్షన్ మొదలైంది. సర్దుబాటు చేస్తారా:గుంటూరు జిల్లా తెనాలి స్థానంలో కూడా ఇటువంటి పరిస్థితే నెలకొంది. జనసేన పీఏసీ చైర్మన్, మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ గతంలో ఈ సీటుకు ప్రాతినిధ్యం వహించారు. టీడీపీ నుంచి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా) కూడా ఇక్కడ ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రస్తుతం ఆయనే టీడీపీ ఇన్‌చార్జిగా ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో మనోహర్ పోటీ చేయాలనుకుంటే తెనాలి నుంచే చేస్తారన్నది సుస్పష్టం. అవసరమైతే మరో చోటకు మారడానికి సిద్ధపడాలని రాజాకు చంద్రబాబు ఇప్పటికే సూచించారని టీడీపీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. రాజాకు ప్రత్యామ్నాయంగా గుంటూరు ఎంపీ స్థానానికి ఆయన పేరు పరిశీలించే అవకాశం ఉందని అంటున్నారు. గుంటూరు సిటింగ్ ఎంపీ గల్లా జయదేవ్ ఈసారి పోటీ పైన స్పష్టత రావాల్సి ఉంది. అయితే, రెండు పార్టీల మధ్య సీట్ల పంచాయితీ సులభంగా తేలే అవకాశం మాత్రం కనిపించటం లేదు. దీంతో..రెండు పార్టీల్లోని ఆశావాహులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

## 24 నుంచి యువగళం




రాజమండ్రి, నవంబర్ 21, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ను పున:ప్రారంభానికి ముహూర్తం ఖరారయినట్లు సమాచారం. నవంబర్ 24 నుంచి లోకేష్ పాదయాత్ర పున:ప్రారంభించనున్నట్లు టీడీపీ నాయకులు చెబుతున్నారు. స్కిల్ డెవెలప్‌మెంట్ కేసులో తన తండ్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుతో లోకేష్ పాదయాత్రను నిలిపివేశారు. కోనసీమ జిల్లా రాజోలు మండలంలో ఈ పాదయాత్ర ఆగింది. తిరిగి అక్కడి నుంచే 24వ తేదీ పాదయాత్రను ప్రారంభిస్తారని తెలుస్తోంది. అయితే ముందుగా అనుకున్న దాని ప్రకారం ఈ యాత్ర ఇచ్ఛాపురం వరకు వెళ్లాల్సి ఉంది. అయితే పాదయాత్రలో మార్పులు చేసినట్లు సమాచారం. ఇచ్ఛాపురం బదులు విశాఖలోనే పాదయాత్ర ముగించే ఆలోచనలో ఉన్నట్లు టీడీపీ వర్గాలు తెలిపాయి. గతంలో చంద్రబాబు తన 'వస్తున్నా మీకోసం పాదయాత్ర'ను విశాఖలోనే ముగించారు. ఇదే సెంట్‌మెంట్‌తో లోకేశ్ కూడా విశాఖలోనే ముగించాలని అనుకుంటున్నారు. అదే ఖరారైతే ఆయన పాదయాత్ర పది, 12 రోజులు మాత్రమే కొనసాగే అవకాశం ఉంది. రానున్న ఎన్నికల కోసం పార్టీని సన్నద్ధం చేయాల్సిన బాధ్యత లోకేష్‌పై ఉండడంతో ఆయన తన పాదయాత్రను కుదించుకునే యోజనలో ఉన్నారని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. చంద్రబాబుపై సీఐడీ పోలీసులు మోపిన కేసులకు సంబంధించి, సుప్రీంకోర్టులో మంగళవారం తీర్పు వెలువడ వచ్చని టీడీపీ వర్గాలు ఆశిస్తున్నాయి. ఒక వేళ తీర్పు మరికొద్ది రోజులు జాప్యమైనా లోకేశ్ పాదయాత్ర 24నే ప్రారంభం అవుతుందని, ఇందులో మార్పేమీ ఉండబోదని టీడీపీకి చెందిన ముఖ్యనేత ఒకరు తెలిపారు. ఈ మేరకు పాదయాత్రకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నట్లు వెల్లడించారు. అయితే లోకేష్ పాదయాత్ర తిరిగి ప్రారంభమయ్య అంశంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉందినారా లోకేష్ యువగళం పాదయాత్రను ఈ ఏడాది జనవరిలో తన తండ్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గం నుంచి ప్రారంభించారు. ఆ తర్వాత రాయలసీమలో పూర్తి చేసుకుని.. కోస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు వరకు కొనసాగింది. ఆ సమయంలో రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు ఒక్కసారిగా మారిపోయాయి. స్కిల్ డెవెలప్‌మెంట్ కేసులో చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయ్యారు. ఆ తర్వాత దాదాపు 50 రోజులకు పైగా జైల్లో ఉండాల్సి వచ్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో లోకేష్ పాదయాత్ర కోనసీమ జిల్లా రాజోలు మండలంలో ఆగింది. దీంతో లోకేష్ రాజమహేంద్రవరం, ఢిల్లీకి పరిమితం అయ్యారు. ఆ తర్వాత పాదయాత్ర ప్రారంభించాలని భావించినా వాయిదా వేసుకున్నారు.యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇప్పటివరకు మొత్తం 2852.4 కిలోమీటర్ల దూరం నడిచారు. 208వ రోజు పొదలాడ, రాజోలు అసెంబ్లీ నియోజకవర్గం, కోనసీమ జిల్లా వద్ద పాదయాత్ర ఆగి పోయింది. చంద్రబాబు అరెస్ట్‌తో ఆగిపోయిన పాదయాత్రను తిరిగి ప్రారంభించాలని లోకేస్ నిర్ణయించారు. కాకుండా విశాఖలోనే పాదయాత్రను ముగించే ఆలోచనలో ఉన్నారు. ఎన్నికలకు ఎంతో సమయం లేకపోవడంతో నారా లోకేష్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. విశాఖలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి అక్కడితో పాదయాత్ర ముగించాలని నారా లోకేష్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## తమిళనాడుతో పులికాట్..వివాదం

నెల్లూరు, నవంబర్ 21, (న్యూస్ పల్స్) తమిళనాడు, కర్ణాటక మధ్య కావేరి జలాల విషయంలో నిత్యం వివాదాలు, ఘర్షణలు చూస్తూనే ఉన్నాం. అలాగే ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మధ్య పులికాట్ సరస్సు(ప్రళయ కావేరి) వేదికగా ఇలాంటి పరిస్థితే ఉంటుంది. పులికాట్ మొత్తం విస్తీర్ణం 640 చదరపు కిలోమీటర్లు. అందులో 84 శాతం ఆంధ్రప్రదేశ్ లోనే ఉండగా మిగిలిన 16 శాతం తమిళనాడులో ఉంటుంది. అది ఇప్పుడు 240 కిలోమీటర్లకు కుంచించుకు పోయింది. భూభాగం ఏపీలో ఎక్కువగా ఉన్నా నీటి శాతం తమిళనాడులో ఎక్కువగా ఉంది. ఎంత అంటే తమిళనాడు భూభాగంలో సరస్సులో నీటి శాతం 80 శాతం ఉంటే కేవలం 20 శాతం మాత్రమే ఆంధ్రప్రదేశ్ భూభాగంలో ఉంది. అందుకు కారణం సముద్రాన్ని అనుకుని ఉన్న పులికాట్ ఉప్పునీటి సరస్సుకు జీవమైన నీరు వచ్చేది సముద్రం నుంచే. గతంలో సహజ సిద్ధంగా ఉండే ముఖ ద్వారాల నుంచే అవి కాస్త పూడికతో నిండిపోవడంతో సరస్సులో నీటి శాతం తగ్గిపోయింది. ఒకప్పుడు నిత్యం నీటితో నిండిపోయి ఉండే ఈ సరస్సు ఏపీలో ఏడారిలా మారిపోయింది. నీరు పుష్కలంగా ఉంటే మత్స్య సంపద విరివిగా ఉంటుంది. పులికాట్ సరస్సుపై ఆధారపడి లక్షలాది మంది జాలర్లు జీవిస్తున్నారు. ప్రస్తుతం వీరందరికి ఉపాధి లేకుండా పోయింది.తమిళనాడు తీరంలో ఉండే ముఖద్వారాలను మాత్రం ఏటా అక్కడి ప్రభుత్వం పూడిక తీయిస్తోంది. దీంతో అక్కడ నీటి సామర్థ్యం ఉంటోంది. ఏపీలో మాత్రం పూడిక తీత జరగడం లేదు. ఎన్నికలొచ్చిన ప్రతిసారి సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఇదొక ఎన్నికల ప్రచారాస్త్రంగా మారుతోందే తప్ప పరిష్కారం మాత్రం లేదు. గత ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి తమ ప్రభుత్వం వస్తే పూడిక తీత చేపడతామని హామీ ఇచ్చారు. అది ఇప్పుడు ఆచరణలోకి రాబోతోంది. మత్స్యకారుల కుటుంబాల ఏళ్లనాటి కలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అడుగులు ముందుకు వేస్తూ పులికాట్ సరస్సు ముఖద్వారాల పూడికతీత శంఖుస్థాపన చేయనున్నారు.. ఇందుకోసం 122 కోట్ల రూపాయల నిధులను కేటాయించారు. అలాగే సూళ్లూరుపేట లోని కాలంగి నది పై 35 కోట్ల రూపాయల నిధులు తో నూతన బ్రిడ్జి నిర్మాణంకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమానికి హాజరవుతున్నారు సీఎం జగన్మోహన్ రెడ్డి.ప్రతియేటా నైజీరియా, బర్మా, కజకిస్తాన్, పాకిస్తాన్ నుంచి డిసెంబర్ నెలలో విదేశీ పక్షులు ఇక్కడకు వలస వస్తాయి. సమీపంలోని పక్షుల విడిది కేంద్రం నెలపట్టుకు వచ్చే విదేశీ పక్షులు పులికాట్ లో ఆహారం కోసం వస్తాయి. కొన్ని నెలల పాటు సంతానోత్పత్తి చేసుకుని మళ్లీ తిరిగి వెళతాయి. గత కొన్నేళ్లుగా పులికాట్ లో నీటి జాడ లేని కారణంగా పక్షుల సంఖ్య గణనీయంగా తగ్గింది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ముఖ ద్వారాల పూడిక తీత పూర్తయితే ఏపీలోని పులికాట్ భూభాగంలో నీరు పుష్కలంగా ఉంటుంది. మత్స్య సంపద పెరిగి మత్స్యకార కుటుంబాలకు ఉపాధి పెరగడమే కాకుండా పక్షులకు కూడా ఆహారం దొరుకుతుంది.భారత దేశం అంతరిక్ష ప్రయోగాల కోసం రాకెట్లను ప్రయోగించే శ్రీహరికోట అంతరిక్ష ప్రయోగ కేంద్రం ఉండేది పులికాట్ లేక్ లోనే. పులికాట్ మధ్యలో అనేక దీవులు ఉన్నాయి. అందులో ఉన్న ఒక దీవి శ్రీహరికోట. గురుత్వాకర్షణ తక్కువగా ఉన్న ప్రాంతం కావడంతో 1979 లో ఇక్కడ అంతరిక్ష ప్రయోగ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

## కిరణ్ రెడ్డి... మళ్లీ గాయబ్

తిరుపతి, నవంబర్ 21, మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ ఎన్నికల సమయంలో మళ్లీ కనిపించకుండా పోయారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రిగా పనిచేసిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలో చేరారు. ఆయనను తెలంగాణ ఎన్నికల కోసమే పార్టీలోకి తీసుకున్నారని ప్రచారం జరిగింది. తెలంగాణ బీజేపీ పార్టీ కార్యాలయంలో కూడా ఆయన కనిపించారు. సీమాంధ్ర ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆయన ఉపయోగపడతారని కమలం పార్టీ అంచనా వేసి మరి అక్కున చేర్చుకుంది. ఆయన వల్ల కొన్ని ఓట్లు అయినా రాకపోతాయా? అని భావించి మరీ కిరణ్ కుమార్ రెడ్డికి కండువా కప్పేసింది. ప్రధాని మోదీ వచ్చినప్పుడు కూడా ఆయన స్వాగతం పలుకుతూ ఎయిర్‌పోర్టులో కనిపించారు. ఇక కాంగ్రెస్ లో కొన్నేళ్లు పాటు ఉన్నా సైలెంట్ గా ఉన్న కిరణ? కుమార్ రెడ్డి బీజేపీలో చేరిన తర్వాత యాక్టివ్ అవుతారని భావించారు. అయితే ఆయన ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేయడంతో ఇటు తెలంగాణకు, అటు ఆంధ్రప్రదేశ్ లో జరిగే ఎన్నికలకు బాగా పనికొస్తాడని, పనిమంతుడని నమ్మి పార్టీలో చేర్చుకున్నారు. పైగా మాజీ ముఖ్యమంత్రి అన్న ట్యాగ్ మెడకు వేలాడుదీసుకుని తిరుగుతుండటం కూడా ఆయనకు ప్లస్ పాయింట్ అయింది. ఆయన పార్టీలో చేరితే రెడ్డి సామాజికవర్గం ఓటర్లు కమలం వైపు చూస్తారని భావించారు. కానీ కిరణ్ కుమార్ రెడ్డి వల్ల తెలంగాణలో లాభం కంటే నష్టమే ఎక్కువ అని గ్రహించినట్లుంది. అందుకే ఆయనను ఈ ఎన్నికలకు దూరం పెట్టింది.గత కొద్ది రోజులుగా ఆయన తెలంగాణలో కనిపించడం మానేశారు. పోనీ తెలంగాణలో ఆయనపై వ్యతిరేకత ఉంది కదా? అనుకుంటే... ఏపీ బీజేపీలోనైనా యాక్టివ్ గా ఉండాలి కదా? మరి అక్కడ కూడా కనిపించడం మానేశారు. ఆయన అప్పడెప్పుడో ఏపీకి వచ్చి ఒక మీడియా సమావేశం పెట్టి కనిపించి వెళ్లిపోయారు. తర్వాత బీజేపీ అధ్యక్షురాలు పురంద్రీశ్వరి బాధ్యతలను చేపట్టే సమయంలో ఒక లుక్ వేసి వెళ్లిపోయారు. ఇక అంతే ఆయన అడ్రస్ లేదు. హైదరాబాద్ లోనే ఉంటున్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఇక్కడా, అక్కాడ కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఆయనను అసలు పార్టీలోకి ఎందుకు తీసుకున్నట్లు అన్న చర్చ మొదలయింది. నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణలో పార్టీ కార్యాలయానికి రాగానే విజయశాంతి గుర్రుగా చూశారు. సమైక్య వాది మన పార్టీలోకి రావడమేంటని జాతీయ పార్టీ మహిళ నేత కస్సుమన్నారు. ఆమె వేదికపైకి ఎక్కకుండానే వెళ్లారు. తెలంగాణ ద్రోహులను పార్టీలోకి తీసుకున్నందుకు తాను వేదికపైకి వెళ్లలేదని కూడా విజయశాంతి చెప్పారు. అలా తెలంగాణలో ఆయన రాక లాభం కాకుండా నష్టమే తెచ్చింది. పోనీ సమైక్యాంధ్ర కోసం పోరాడిన ఏపీలోనైనా ఆయన కాలు కదుపుతారునుకుంటే అది కమలనాధులకు అత్యాశే మిగిలింది. కదలడు.. వదలడు... అన్న తరహాలో ఆయన ఏ పార్టీలో ఉన్నా వ్యవహరిస్తుండటంతో రాజకీయంగా వ్యక్తిగతంగా నష్టపోతురన్నారు.



## రుషి కొండపై అన్ని కోట్లా...



విశాఖపట్టణం, నవంబర్ 21, విశాఖలోని రుషికొండలో నిర్మాణాలపై స్పష్టత వస్తోంది. అవి సీఎం క్యాంప్ కార్యాలయం, నివాసం కోసమేనని తెలుస్తోంది. దీనికి గాను వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినట్లు ప్రభుత్వం చెబుతోంది. ప్రభుత్వ వెబ్ సైట్ లో వివరాలు పొందుపరచడంతో ఈ విషయం బయటపడింది. విలాసవంతమైన భవనాలు, ఆధునిక సౌకర్యాలతో చేపడుతున్న నిర్మాణాలు విషయంలో ప్రభుత్వం గోప్యత పాటిస్తూ వచ్చింది. కానీ కోర్టు ఆదేశాలతో వివరాలు వెల్లడించడం తప్పనిసరిగా మారింది. అంచనా వ్యయం కంటే 16% అధిక ధరలకు పనులు అప్పగించడం వెలుగులోకి వచ్చింది.చాలా రోజులుగా రుషికొండపై నిర్మాణాలు చేపడుతున్న సంగతి తెలిసిందే. పర్యాటక ఆనవాళ్లను లేకుండా చేసి.. అక్కడ ప్రభుత్వ భవనాల నిర్మాణం చేపడుతున్నారని గత కొద్దిరోజులుగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై న్యాయస్థానాల్లో సైతం ఫిర్యాదులు వెల్లువెత్తాయి. కోర్టులో కేసులు పెండింగ్ లో ఉన్నాయి. అయినా ప్రభుత్వం ఎక్కడా వెనక్కి తగ్గలేదు. తెరచాటు నిర్మాణాలు పూర్తి చేసింది. దీనిపై విపక్షాలు ఎన్ని రకాలు విమర్శలు చేసిన స్పందించిన దాఖలాలు లేవు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అయితే నేరుగా రిషికొండ వెళ్లి పరిస్థితిని తెలుసుకున్నారు. అక్కడ జరుగుతున్న నిర్మాణాలు పై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయినా సరే ప్రభుత్వం నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లేదు.అయితే ప్రభుత్వ జీవోలు విషయంలో హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇక్కడ జరుగుతున్న నిర్మాణాలు ఏంటి? వాటికి చేసిన ఖర్చు ఎంత? అన్నదానిపై జీవోలను ఆన్లైన్లో పెట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.దీంతో ప్రభుత్వం ఆ వివరాలను పెట్టడం అనివార్యంగా మారింది. రూ. 433 కోట్లు ఖర్చు చేసినట్లు స్పష్టం చేసింది. ఋషికొండ పునర్ అభివృద్ధి ప్రాజెక్టు పేరుతో ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ నుంచి తొలుత రూ.350.16 కోట్లు కేటాయించింది. వాటికి అదనపు కేటాయింపులు చేసింది. కళింగ, వేంగి, గజపతి, విజయనగర బ్లాకుల పేరుతో భారీ నిర్మాణాలు చేపట్టింది. అయితే తాజా ఖర్చుతో రూ.100 కోట్లు దాటితే న్యాయ సమీక్షకు వెళ్తామన్న ఉత్తర్వులను ప్రభుత్వమే ఉల్లంఘించింది.ప్రారంభంలో ఈ నిర్మాణాలను పర్యాటకంగా ప్రభుత్వం చూపించింది. తరువాత ఐఏఎస్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసింది. సీఎం క్యాంప్ కార్యాలయం ఏర్పాటుకు అనుకూలమంటూ నివేదిక తెప్పించుకుంది. ఈ ప్రాజెక్టు పనుల్లో భాగంగా తొలి దశలో రూ.92 కోట్లు కేటాయించారు. అయితే రూ.159 కోట్లకు మార్చారు. రెండో దశ పనులకు రూ.94.49 కోట్లు ఖర్చు చేశారు. మూడో దశలో రూ.112.76 ఓట్లుగా చూపారు. ఇందులో రహదారులు, తాగునీరు, విద్యుత్, మురుగు నీటిపారుదల పనులకు రూ.46 కోట్లు ఖర్చు పెట్టడం విశేషం. అయితే ఇది సొంత నిర్మాణాలు మాదిరిగా అత్యాధునిక టెక్నాలజీ, ప్రైవేట్ ఆర్కిటెక్చర్ సేవలను వినియోగించడం విశేషం. అయితే ఇన్నాళ్లు గోప్యత పాటించగా.. ఇప్పుడు బయటకు వెల్లడించడం.. వందల కోట్ల ఖర్చు చేయడం పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## క్యూలైన్లు,అభివృద్ధి పనులు పరిశీలన..



విభారె న్యూస్ నవంబర్ 21 శ్రీశైలం..శ్రీశైల ఆలయ క్యూలైన్లను సిద్ధి రామప్ప ఙిజ్యసముదాయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి, ఈవో పెద్దిరాజు పరిశీలించారు.క్యూ లైన్ లను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, క్యూలైన్లలో వేచిఉన్న భక్తుల పట్ల శ్రద్ధ వహించాలని వారికి ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఆయా సిబ్బంది చూసుకోవాలని ఆదేశించారు. వాణిజ్యసముదాయంలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు.

## పాత పద్ధతిలోనే రిజిస్ట్రేషన్లు కొనసాగించాలి.



విభారె న్యూస్ నవంబర్ 21ఎమ్మిగనూరు..రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్డు ప్రైమ్ 2.0ను రద్దుచేసి పాత పద్ధతిలోని రిజిస్ట్రేషన్లు కొనసాగించాలని దస్తావేజు లేఖరుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దస్తావేజులేఖరులు నిరసన చేపట్టి ఎమ్మిగనూరు సబ్ రిజిస్టర్ కు వినత పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రైమ్ 2.0 అసలైన రిజిస్ట్రేషన్ పత్రాలు రావు అన్నారు. కొత్త విధానం వలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నార న్నారు.ఈ విధానం వల్ల ఎన్నో ఏళ్లగా జీవిస్తున్న దస్తావేజు లేఖరులు రోడ్డున పడటం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో దస్తావేజులేఖరులు భీమిరెడ్డి, వెంకటేష్, సత్యనారాయణ ప్రసాద్, విజయ్ ప్రసాద్, చాంద్ పీరా, రంగస్వామి, మల్లి, నరేంద్ర, సోమేశ్, రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రోగ్రాం



పెద్దకడబూరు నవంబర్ 21( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలంలోని కల్లుకుంట గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జులు రామాకాంత్ రెడ్డి, జీకే బాబురావు స్వామి ఆధ్వరంలో మంగళవారం బూత్ నెంబర్ 200 పరిధిలో 15 హౌసెస్, బూత్ నెంబర్ 201 పరిధిలో 10 హౌసెస్, బూత్ నెంబర్ 202 పరిధిలో 8 హౌసెస్ రిజిస్ట్రేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు సర్దార్ బాషా, దాసప్ప రెడ్డి, చింతపల్లి తాయన్న, ఈరప్ప, మహమ్మద్ రఫీ పాల్గొన్నారు

## సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు భార్గవ రెడ్డిని సన్మానించిన ఎమ్మిగనూరు సోషల్ మీడియా టీం.



విభారె న్యూస్ నవంబర్ 21 కర్నూలు జిల్లా ప్రతినిధి.కర్నూలు సోషల్ మీడియా సమావేశానికి మంగళవారం రోజు ముఖ్యఅతిథిగా రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షులు సజ్జల భార్గవ రెడ్డి హాజరయ్యారు. సమావేశానికి హాజరై ఎమ్మిగనూరు సోషల్ మీడియా టీం చాంద్ తదితరులు సజ్జల భార్గవరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సోషల్ మీడియా టీం లన్నియు హాజరయ్యారు.

# టి.వి. 9 కాలనీ లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్...

**- నాటుసారా పై విస్తృతంగా దాడులు.**

**- అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో సోదాలు.**

విభారె న్యూస్ నవంబర్ 21 కర్నూలు (జిల్లా ప్రతినిధి).జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ ఆదేశాల మేరకు శాంతిభద్రతల పై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసి నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కర్నూలు సబ్ డివిజన్ పోలీసులు బృందాలుగా ఏర్పడి మంగళవారం తెల్లవారుజామున కర్నూలు డిఎస్పీ విజయశేఖర్ సమక్షంలో కర్నూలు తాలుకా సిఐ శ్రీరామ్ ఆధ్వర్యంలో టి.వి. 9 కాలనీ లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.కర్నూల్, టీవీ9 కాలనీ ప్రజలతో కర్నూలు పట్టణ డిఎస్పీ విజయ శేఖర్, ట్రైనీ డీఎస్పీ భావన లు మాట్లాడుతూ నాటు సారా తయారీ దారుల పై నిరంతర నిఘా ఉంచుతామన్నారు.ఈ దాడులు మరింత ముమ్మరం చేస్తామన్నారు. నాటుసారా తయారీ, విక్రయం దారులు నాటు సారా జోలికి పోకూడదన్నారు.ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని రౌడీ మూకలు, అల్లరి మూకల ను హెచ్చరించారు.ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ దాడులలో ఇద్దర్నీ అరెస్ట్ చేసి సరైన ధృవ పత్రాలు లేని 30 ద్విచక్ర



వాహనాలు,20 లీటర్ల నాటుసారా ను స్వాధీనం చేసుకున్నారు.600 లీటర్ల నాటు సారా ఊటను ధ్వంసం చేశారు.ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లో ట్రైనీ డీఎస్పీ భావన, శ్రీకర్నూలు తాలుకా సిఐ శ్రీరామ్, కర్నూల్ దిశ పియస్ సీఐ కళా వెంకట రమణ, కర్నూల్ రూరల్ సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, 6 మంది ఎస్సైలు,50 మంది పోలీసులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ మేటిలకు శిక్షణ



పెద్దకడబూరు నవంబర్ 21 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలం యంపీడీఓ కార్యలాయము నందు రిజిస్టర్ అయిన 218 మంది మేటీలకు ఎంపీడీఓ ఆదేశాల మేరకు, జనార్ధన్ సారు గారి ఆధ్వర్యంలో మేటీల శిక్షణ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో మేటీల విధులు బాధ్యతలు, డిమాండు ఎలా తీసుకోవాలి, వర్క్ లోకేషన్, మస్టరు హాజరు వేయుట, మొబైల్లో మొదటి ఫోటో,



రెండవ ఫోటో హాజరు పంపించే విధానము, పనులకు కొలతల మార్కింగ్ ఇచ్చుట, పండ్ల తోటల పెంపకం పైన, వలసల నివారణ పైన, జాబ్ కార్డు అప్డేట్ చేయుట, శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మండల నాయకులు రామ్మోహన్ రెడ్డి గారు హాజరు కావడం జరిగినది, మేటీలకు ఎపిఓ, టెక్నికల్ అసిస్టెంట్లు 50 మందికి శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా పాల్గొనడం జరిగినది. రేపు కూడా మరో 50 మందికి శిక్షణ కార్యక్రమం ఉంటుంది

## అవినీతికి పాల్పడినటువంటి గతంలో గోనెగండ్ల మండలంలో ఉన్న ఎంఈఓ వినోద్ కుమార్ గారిని సస్పెండ్ చేయాలి

×గోనెగండ్ల నవంబర్ 21 విభారె న్యూస్ ప్రతినిధి:-× ఈరోజు రాయలసీమ సంఘాల ఆధ్వర్యంలో అవినీతికి పాల్పడినటువంటి వినోద్ కుమార్ గారిని సస్పెండ్ చేయాలని ఈరోజు సబ్ కలెక్టర్ ఆఫీస్ స్పందన కార్యక్రమంలో ఏ ఓ, గారికి వినతి పత్రాన్ని అందజేయడం. ఈ సందర్భంగా ఆర్ వి ఎఫ్, రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ పోతులపాడు నాగరాజు ఆర్ పి ఎస్ ఎఫ్ , రాయలసీమ పోరాట స్టూడెంట్ ఫెడరేషన్, ఆఫ్రిది,ఆర్ యు ఎస్ ఎఫ్ ఎఫ్ రఘునాథ్ మాట్లాడుతూ గోనెగండ్ల మండలంలో గతంలో ఎం ఈ ఓ ,గా వ్యవహరించినటువంటి వినోద్ కుమార్ గారు టారాల్ ట్రైనింగ్ డబ్బులు స్వాహా చేయడం జరిగింది. అదే కాకుండా జె బి కే, ట్రాన్స్పోర్ట్ చార్జీలను కూడా ఆయన సొంత ఖర్చులకే వాడుకోవడం జరిగింది. మరియు ఆయన హయంలో గ్లోబల్ జీనియస్ స్కూలు కు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. కానీ ఆ స్కూలు పెట్రోల్ బంక్ ఆనుకొని ఉన్నా కూడాగ్లోబల్ జీనియస్ స్కూల్ యాజమాన్యం దగ్గర డబ్బులు పుచ్చుకొని ఆ స్కూల్ కి అక్రమంగా పర్మిషన్ ఇవ్వడం జరిగింది.



అక్కడున్న పెట్రోల్ బంక్ కు ఏదైనా అపాయం జరిగి చో ఆ స్కూల్లో చదివి పిల్లలకు భారీ ప్రమాదం జరుగుతుంది. అన్ని వారుతెలియజేయడం జరిగింది. ఇకనైనా జిల్లా విద్యాధికారులు అక్రమ పర్మిషన్లు ఇచ్చినటువంటి ఎం ఈ ఓ, వినోద్ కుమార్ ని ఎక్కడ పనిచేస్తున్న సస్పెండ్ చేసి పర్మిషన్ ఇచ్చినటువంటి గ్లోబల్ జీనియర్స్ స్కూల్ రిగిగ్నేషన్ ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో దీనిపైన ధర్నాలు రాస్తారోకలు ఉద్రిక్తం చేస్తామని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు రాము, రాజు, నవీన్ తదితరు నాయకులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పేషెంట్ కు 25,000 ఆర్థిక సహాయం.



విభారె న్యూస్ నవంబర్ 21 కర్నూలు జిల్లా ప్రతినిధి.బుట్ట ఫౌండేషన్క్యాన్సర్పేషెంట్కొరకు మానవత అభ్యర్థనకు స్పందించిన బుట్ట ఫౌండేషన్. హైరిస్క్ బ్లడ్క్యాన్సర్తో బాధపడుతున్న 7 సం. చిన్నారి వేదవల్లి చికిత్సకోసంమానవతా మహిళా విభాగం అభ్యర్థన మేరకు బుట్టా ఫౌండేషన్ అధ్యక్షురాలు మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి బుట్టారేణుక రూ.25000/- ఆర్థిక సహాయం అందించడం జరిగింది.చిన్నారిచికిత్స కోసం మానవత మహిళా విభాగం కన్వీనర్ యానీ ప్రతాప్, అధ్యక్షురాలు అపర్ణ లు శ్రీమతి బుట్టా రేణుక ని సంప్రదించటం జరిగింది .వెంటనే స్పందించిన శ్రీమతి బుట్టా రేణుకఫౌండేషన్ తరుపున చిన్నారి సహాయం కోసం ఏర్పాటుచేసిన అకౌంట్ కు రూ.25 వేలుఅమౌంట్పంపడంజరిగింది.మహిళా విభాగం ఉపాధ్యక్షురా లుదీప,లక్ష్మిమిత్ర బృందం ప్రత్యేక శ్రద్ద తో చిన్నారి చికిత్స కోసం విరాళాలుసేకరించడంజరిగింది.బుట్టా ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందించడం పట్ల మానవతా మహిళా విభాగం సభ్యులు, మానవతా కార్యవర్గ సభ్యులు అభినందించడం జరిగింది.

## బిజెపి పాలమూరు ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపిద్దాం.



విభారె న్యూస్ నవంబర్ 21 కర్నూలు.బిజెపి పాలమూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఏ.పి.మిథున్ కుమార్ రెడ్డినీ గెలిపిద్దాం అని న్యూటౌన్ నందు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగిన ఈకార్యక్రమంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు కనిగిరి నీలకంఠ రాష్ట్ర నాయకులు నగరూరిరాఘవేంద్ర మురళినాయుడు జిల్లా నాయకులు వేల్పులగోపాల్ కోటియాదవ్ మధుగౌడ్ మహేంద్ర మల్లి గిర భరత్ అజయ్ మహేష్ సురేష్ భీమేష్ తదతరులు ప్రచారంలో పాల్గన్నారు కమలం పువ్వు గుర్తుకే ఓటేద్దాం బీజేపీ గెలుపు రామ రాజ్యస్థాపనకు మలుపు బిజెపిని గెలిపిద్దాం.. 30:11:2023 రామరాజ్య స్థాపనే లక్ష్యంగా ప్రపంచ దేశాలలో భారత్ అగ్రగామిగా నిలిపేందుకు ప్రధాని నరేంద్రమోడీ సారధ్యంలో జరుగుతున్న నిరంతర అభివృద్ధి, కృషి ప్రయత్నాలలో భాగంగా మహబూబ్ నగర్ అసెంబ్లీ నుండి బిజెపి అభ్యర్థిగా మీ ముందుకు వచ్చారు కుల మతాలకు అతీతంగా దౌర్జన్యాలు లేని పాలనను అందించడమే లక్ష్యంగా సుదీర్ఘ కాలము నిస్వార్ధ రాజకీయ నేతగా గుర్తింపు పొందిన మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి తనయుడిగా మీ ముందుకు వస్తున్నారు మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా విజ్ఞప్తినీ చేశారు.

# డిసెంబర్ 15, 16, 17 అఖిలభారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయండి

విభారె న్యూస్ నవంబర్ 21 ఎమ్మిగనూరు..అఖిలభారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలు 2023 డిసెంబర్ 15 ,16 ,17 తేదీలలో కర్నూల్ నగరంలో నిర్వహిస్తున్నారని వీటిని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి. రామాంజనేయులు,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గోవిందు రాముడు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు హనుమంతు లక్ష్మీ నరసయ్య పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్లో అఖిలభారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత కిసాన్ సభ జాతీయ జాతీయ ఉద్యమస్ఫూర్తితో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా ఫీడల్ జమిందారీ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటంలో భాగంగా 1936లో ఏ ఐ కె ఎస్ ఏర్పడింది. అప్పటినుండి ఇప్పటివరకు అనేక రైతాంగ సమరశీల పోరాటాలను నిర్వహిస్తుంది.ఈ జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు వ్యవసాయాన్ని కార్పొరేట్



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న రైతు సంఘం నాయకులు..

కంపెనీల పరం చేసేందుకు 2019లో మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా 500 రైతు సంఘాలు సంయుక్తంగా ఎస్ కే యం ఆధ్వర్యంలో రాజధాని ఢిల్లీ నగరం కేంద్రంగా సంవత్సరం పైగా రైతాంగ రైతాంగం సాగించిన చారిత్రాత్మక పోరాటంలో ఏఐకేఎస్ క్రియాశీలక పాత్ర వహించింది.రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని 50 వేల మంది రైతులను సమీకరించి 2018 సంవత్సరంలో మహారాష్ట్రలో నాసిక్ నుండి ముంబై వరకు లాంగ్ మార్చ్ ని నిర్వహించిన ఘనత ఏఐకేఎస్ కు దక్కుతుంది.మన రాష్ట్రంలో వెనుకబడిన ఉత్తరాంధ్ర రాయలసీమ ప్రాంతాల అభివృద్ధి కోసం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం కృష్ణా జిల్లాలో రాయలసీమకు మళ్ళించి రాయలసీమ ప్రాంతాన్ని కరువు నుండి కాపాడాలని రైతాంగం నిర్వహించిన పోరాటాలలో ఏ కేస్ అగ్ర బాగానే ఉన్నది. రైతాంగం పండించిన పంటలకు మద్దతు ధర కరువు నివారణ చర్యలు వ్యవసాయానికి 24 గంటల కరెంటు,రుణమాఫీ,అనేక రకాలుగా భూములు కోల్పోయిన రైతులకు న్యాయమైన నష్టపరిహారం ఇప్పించుట కొరకు ఏఐకేఎస్ పోరాడుతుంది. కర్నూలు జిల్లాను కర్నూలు జిల్లాగా ప్రకటించాలని, కరువు నష్టపరిహారం ఎకరాకు 40000 రూపాయలు ఇవ్వాలని అనేక పోరాటాలు చేసింది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 15 నుండి 17 వరకు జరుగు ఏఐకేఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదాయం కొరకు రైతులు, వ్యాపార వర్గాలు, రైతు శ్రేయోభిలాషులు అందరూ ఆర్థికంగాసహకరించి సభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐకేఎస్ నాయకులు అబ్దుల్లా, రమేష్ సూరి, ఎస్ఎఫ్ఐ నాయకులు రంగప్ప, విజయ్ పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190